## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారీగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 12 జులై 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## అగ్నిపథ్‌లో మార్పులు తప్పనిసరి



**మన వార్త** దేశ రక్షణ కోసం సైన్యం అవసరం. దాని లెక్కకు సరిపడేలా ఏటా రిటైర్మెంట్లు, నియామకాలు జరుగుతూనే ఉండాలి. బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఈ రంగానికి తగిన ప్రాముఖ్యత ఉంటుంది. అయితే సాంకేతికత పెరగడంతో ప్రపంచ దేశాల్లో ఆధునిక ఆయుధాల తయారీ, సేకరణ ఎక్కువవుతోంది. ఇప్పుడు మనుషుల కన్నా వైజ్ఞానిక రణ సామగ్రికే ప్రాధాన్యత ఎక్కువ. వాటి ఆధారంగానే ఒక దేశ రక్షణ వ్యవస్థను అంచనా వేస్తున్న కాలమిది. మన దేశంలో ప్రతి యేడు రక్షణ శాఖకు ఇచ్చే సొమ్ములో సైనికుల జీతభత్యాలు, పింఛన్ల చెల్లింపులకు సగానికి పైగా వెళ్ళిపోతోంది. ఈ భారాన్ని తగ్గించడం వల్ల దేశ అమ్ముల పొదిలో ఆధునిక ఆయుధాలు అధికంగా చేర్చవచ్చని ప్రభుత్వం ఆలోచన. దీని కోసం దాదాపు గత పదేళ్ల నుండి సైన్యంలో కొత్త నియామకాలు తగ్గించివేశారు. రిటైర్మెంట్‌లో 50% మాత్రమే రిక్రూట్ మెంట్ జరుగుతోంది. పై అధికారులు పోనూ అన్ని విధాల సైనిక సిబ్బందిని స్వల్పకాలిక ప్రాతిపదికన నియమించుకుంటే రక్షణ శాఖపై భారం మరింత తగ్గుతుందనే ఆలోచన నుంచి అగ్నిపథ్ అనే స్కీమ్ పుట్టింది. సైన్యంలో పని చేయడం బతుకు తెరువుకు ఉద్యోగంగా కాకుండా పౌరుడిగా దేశ రక్షణ సేవగా యువత భావించాలనే సూత్రం ఈ ఆలోచన వెనుక ఉంది. అలా అగ్నిపథ్ మన దేశంలో జూన్ 2022లో ప్రవేశపెట్టబడింది. దాని విధివిధానాలు తెలియగానే సర్వత్రా వ్యతిరేకత, నిరసనలు వెల్లువెత్తాయి. ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో యువత ఆందోళన చేపట్టింది. అదే నెలలో అగ్నిపథ్‌ని రద్దు చేయాలని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వందలాది మంది యువకులు చేసిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రైలు పెట్టెలు తగలబడ్డాయి. ఎంతో మంది యువకులపై కేసులు కూడా నమోదు అయ్యాయి. సైన్యం లో చేరేందుకు శిక్షణ తీసుకుంటున్నామన్నవారు ఆందోళకారులుగా ముద్రపడి దానిలో చేరే అర్హత కోల్పోవడం విషాదకరం. అగ్నిపథ్ నియమావళి ప్రకారం 17 – 21 మధ్య వయస్కులను మూడు విభాగాల సైన్యంలోఅగ్నివీరులుగా ఎంపిక చేసుకుంటారు. వారి ఉద్యోగ కాలం నాలుగేండ్లు. సర్వీసు పూర్తయ్యాక వారిలోంచి 25% మంది మాత్రం సర్వీసులో కొనసాగుతారు. మిగితా వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్‌గా సుమారు రూ. 12 లక్షలు ఇస్తారు. విధి నిర్వహణలో మరణించిన వారికి పరిస్థితుల ఆధారంగా రూ. 25 నుండి 45 లక్షల దాకా ఎక్స్‌గ్రేషియా ఉంటుంది. మిగిలిన సర్వీసు కాలం జీతాన్ని కూడా కుటుంబానికి అందజేస్తారు. ఈ విధానాన్ని కేంద్రం ఎంత సమర్థించుకున్నా సైన్యంలో చేరాలన్న ఉత్తరాది యువతకు తీవ్ర నిరాశే మిగిలింది. నాలుగేళ్ళ సర్వీసు తర్వాత బయటికి వచ్చి తిరిగి ఉద్యోగాన్ని వెదుక్కోవడం కష్టమని వారు వాపోతున్నారు. విపక్షాలు కూడా అగ్నిపథ్ విధానాన్ని వ్యతిరేకించాయి. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తమ ప్రభుత్వం వస్తే అగ్నిపథ్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. ఆయన మాటకు ప్రజలు మద్దతు పలికారని ఉత్తరాది ఓటర్ల సరళి తెలియజేస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి ఆయా ప్రాంతాల్లో బలహీనపడింది. మహారాష్ట్ర, బీహార్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో ఆ పార్టీకి సీట్లు తగ్గి వారి ప్రభుత్వం ఈసారి సంకీర్ణంలో పడక తప్పలేదు. కొత్త ప్రభుత్వం కొలువు తీరగానే మోడీ ప్రభుత్వానికి భాగస్వామ్యపక్షాల నుండే అగ్నిపథ్ విషయంలో సవరణల డిమాండ్ ఎదురైంది.

### గృహజ్యోతి వినియోగదారులకు
## మరో అవకాశం




**మన వార్త** తెలంగాణలో నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ సరఫరా చేసే 'గృహజ్యోతి' పథకంలో లోపాల సవరణలకు, దరఖాస్తుల నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్టు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో వినియోగదారులు అందజేసిన దరఖాస్తుల్లో విద్యుత్ కనెక్షన్ నంబరును తప్పుగా నమోదు చేసినవారికి సవరణ అవకాశం కల్పించి జీరో బిల్లులు జారీ చేస్తామని వివరించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణలో దిగ్గజ కంపెనీ భారీ పెట్టుబడులు



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో అమెరికా టెలికమ్యూనికేషన్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ భారీ పెట్టుబడులను పెట్టేందుకు సిద్ధమైంది. రూ. 500 కోట్లతో రాష్ట్రంలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మైక్రోలింక్ నెట్ వర్క్స్ ముందుకొచ్చిందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ నగరానికి చెందిన పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభిస్తుందని మంత్రి వెల్లడించారు. మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు గురువారం మంత్రి శ్రీధర్ బాబుతో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ. 500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. దీంతో రానున్న మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదన్నారు. ఈ సమావేశంలో పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు తోపాటు డైరెక్టర్ నమ్ముత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డెనిస్ మొటావా, సియూన్ ఫిలిప్స్, జో జోగ్బి, అశోక్ పెర్సోత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో ఓ ప్రేమోన్మాది ఘాతుకం...




**మన వార్త** వరంగల్ జిల్లాలో ఓ ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ప్రేమించిన అమ్మాయి కుటుంబంపై విచక్షణా రహితంగా తల్వార్‌తో దాడి చేసిన ఘటన వరంగల్ జిల్లా చంద్రరావు పేట మండలం 16 చింతల తండా జరిగింది. ఈ దాడిలో యువతి తల్లి, తండ్రులు మృతి చెందారు. యువతి, ఆమె తమ్ముడు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గూడూరు మండలం గుండెంగకి చెందిన మేకల నాగరాజు అలియాస్ బన్నీ 16 చింతల తండా దీపిక ప్రేమించుకున్నారు. అమ్మాయి కుటుంబ సభ్యులకు చెప్పా పెట్టకుండా ఇంట్లోనుంచి పారిపోయి పెళ్లి చేసుకున్నారు. పెళ్లైన రెండు నెలలకే దీపిక, నాగరాజుల మధ్య మనస్పర్ధలు తలెత్తడంతో పోలీసులు, పెద్దల సమక్షంలో విడిపోయారు. ఈ క్రమంలో నిందితుడు ముందస్తు కుట్రలో భాగంగా బుధవారం అర్ధరాత్రి 1:35 నిమిషాల సమయంలో తల్వార్‌తో దీపిక ఇంటికి వచ్చాడు. ఇంటి బయట గాడ నిద్రలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులపై దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో అమ్మాయి తల్లి బానోతు సుగుణ అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి బానోతు శ్రీనివాస్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. నిందితుడు దాడితో తీవ్రగాయాల పాలైన దీపిక, ఆమె తమ్ముడు మదన్‌లు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడి అనంతరం నిందితుడు పరారాయ్యాడు. నిందితుడి దాడితో స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు నాగరాజు కోసం బృందాలుగా విడిపోయి పోలీసులు గాలింపు చర్యల్ని ముమ్మరం చేశారు.

## మారని నాన్న...
### అక్కున చేర్చుకున్న ఆశ్రమం...




మన వార్త :కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో భాగంగా పసి మనసులను కలిసి వేసే సంఘటన ఏర్పడింది. జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లికి చెందిన సోమ సారయ్య, సత్తమ్మలకు పూజ, బన్నీ పిల్లలు. కుటుంబకలహాలతో సత్తమ్మను సారయ్య హత్య చేశాడు. సారయ్యకు జీవిత ఖైదు పడింది. అనాథలైన పూజతోపాటు బన్నీని అప్పటి సీఐ సుందరగిరి శ్రీనివాసరావు చేరదీసి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాథాశ్రమ నిర్వాహకుడు గోపగాని వీరస్వామికి అప్పగించాడు. అప్పటి నుంచి వారి ఆలనా పాలనా వారే చూసుకుంటూ పెంచి పెద్ద చేశారు. ప్రస్తుతం పూజ డిగ్రీ, బన్నీ ఇంటర్ చదువుతున్నాడు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా అందులో సారయ్య కూడా ఉన్నాడు. బయటకు వచ్చాక పిల్లలు అనాథాశ్రమంలో ఉన్నారని తెలుసుకుని వెళ్లి వారిని కలుసుకున్నాడు. 'నేను మారిపోయా, చేసిన దానికి పశ్చాతపడుతున్నా, ఇంతకాలం మీరు అనాథలుగా బతికింది చాలు. ఇక నుంచి మీ బాగోగులు చూసుకుంటా' అని జమ్మికుంట–శ్రీరాములపల్లి మధ్య ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అందులో పిల్లలను ఉంచాడు. రెండు రోజులు సరిగ్గానే ఉన్నా మూడో రోజు హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి ఫోన్? చేశాడు. 'మీరు నాకు పుట్టలేదు. నా పిల్లలే కాదు. నేను ఇంకో పెళ్లి చేసుకుంటా. మీ సర్టిఫికెట్?లో కూడా నా పేరు ఉండకూడదు' అంటూ ఫోన్? పెట్టేశాడు. దీంతో వారు బోరున విలపిస్తూ మళ్లీ అనాథాశ్రమానికి వెళ్లిపోయారు. చిన్నప్పటి నుంచి వారిని పెంచిన నిర్వాహకుడు వీరస్వామి మళ్లీ అక్కున చేర్చుకుని మానవత్వాన్ని చాటాడు.

## నిర్మల జగ్గారెడ్డి బాధ్యతల స్వీకరణ.



**మన వార్త** నిర్మల జగ్గారెడ్డిని అభినందిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో సిరిసిల్ల రాజయ్య, మధుయాస్కీగౌడ్, హర్కర వేణుగోపాల్ తదితరులు నారాయణగూడ, న్యూస్‌టుడే: టీజీఐఐసీ ఛైర్‌పర్సన్‌గా తూర్పు నిర్మల జగ్గారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఐఐసీ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జయరెడ్డి, సీనియర్ నేతలు మధుయాస్కీగౌడ్, సిరిసిల్ల రాజయ్య పాల్గొని ఆమెను అభినందించారు. తెలంగాణ బీసీ ఆర్థిక సహకార సంస్థ ఛైర్మన్‌గా నూతి శ్రీకాంత్, తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా మానాల మోహన్‌రెడ్డి కూడా తమ కార్యాలయాల్లో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రుల ఉత్సవములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 11 (మనవార్త ప్రతినిధి ఫాల్గుణ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవములు గ్రామపంచాయతీ దగ్గరలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంతంలో వేముల హనుమంతరావు (అంజిబాబు) తేజస్విని దంపతులు ఎస్ ఎస్ ఎల్ జి టూర్ ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవములు విశాఖపట్నం శ్రీ వారాహి పీఠం శ్రీ విద్యా ఉపాసకులు బ్రహ్మశ్రీ వామన శర్మ వారి ఆధ్వర్యంలో హనుమంతురావు దంపతుల ఇంటి వద్ద అత్యంత వైభవోపేతంగా వారాహి అమ్మవారి ఉత్సవములు 06.07.2024-14.07.2024 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు మహా సంకల్పం గణపతి పూజ మండపారాధన పుణ్యా వచనం సకల దేవత మండప ఆరాధన పలస స్థాపన దీక్ష ధారణ అభిషేకములు కుంకుమార్చన సామూహిక సహస్రనామ అర్చన ఏకాంత సేవ హెూమం మహా మంగళ హా రతి స్వస్తి వాచనం అభిషేకములు అర్చనలు హెూమములు లక్ష్మీ పుష్పార్చన సౌందర్య లహరి పారాయణం మహా మంగళహారతి మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తూ 14-07-2024 మహా అన్న ప్రసాదం ఉంటుందని అలాగే 15-07-2024 అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా వేముల హనుమంతరావు దంపతులు అన్నారు.అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అమ్మవారికి అందరూ సమానమేనని ప్రతి ఒక్కరు కూడా .ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు తీసుకొని అమ్మ కృపకు పాత్రులు కాగలరు అన్నారు.

## ఘనంగా బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, జూలై 11( మన వార్త ప్రతినిధి):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం అదేవిదంగా సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో మానసిక పిల్లలకు పళ్ళు పంపిణీ చేశారు.అనంతరం వికలాంగుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుండి కోపరేట్ డైరెక్టర్ గా, కరీంనగర్ కార్పొరేటర్ గా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా మరియు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా ఎదిగి నాయకుడు బండి సంజయ్ కుమార్ అని చెప్పారు. పేద ప్రజల కష్ట - సుఖాలను తెలుసుకొని సహాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని కొనియాడారు. నిండు నూరేళ ్ళ ఆయురారోగ్యాలతో వుండాలని,మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేణి రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల ఉపాధ్యక్షుడు భీమిరి కిషన్ రావు, లింగమూర్తి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సుధాకర్ కు ఘన సన్మానం



**గజ్వేల్ జులై 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** లయన్ డాక్టర్ సుధాకర్ సేవలు అభినందనీయం అని లయన్ పరమేశ్వర చారి అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్ డాక్టర్ సుధాకర్ కు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ చెకప్ నిర్వహిస్తూ ప్రజల్లో మంచి ఆదరణ పొందిన లయన్ డాక్టర్ సుధాకర్ అభినందనీయుడు అని గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు ప్రజలకు ఉచిత డయాబెటిక్ చెకప్ చేస్తూ మళ్ళీ ఈ సంవత్సరం కూడా ప్రతిరోజు ఉచిత డయాబెటిక్ చేయడానికి ముందుకు వచ్చిన లయన్ డాక్టర్ సుధాకర్ కు అభినందనలు తెలిసి లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో డయాబెటిక్ చెకప్ కిట్టు లయన్ డాక్టర్ సుధాకర్ కు అందజేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ సంజయ్ గుప్త,లయన్ దొంతుల సత్యనారాయణ గుప్త, లయన్ ఎల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి



**-రజితపరమేశ్వర్ రెడ్డి...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 12, (మన వార్త)** ఉప్పల్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను కేటాయించాలని కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కోరారు. గురువారం రజితపరమేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ ను కలిసి నిధుల కేటాయింపుకు సంబంధించిన పనులను తెలియజేస్తూ వినతిపత్రం అందచేశారు. డివిజన్ లోని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర పనులకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు.

## ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ..



**వేములవాడ, జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్ పర్సన్ గా మానాల మోహన్ రెడ్డి పదవి స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం



**-లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ**

**గజ్వేల్ జులై 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం అల్పాహారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ కు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,లయన్ పరమేశ్వర చారి కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మాట్లాడుతూ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ జన్మదినం సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలడం జరిగిందని,యువతకి ఆదర్శంగా ఎన్ సీ సంతోష్ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు, అలాగే ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్ నేతి శ్రీనివాస్ జపాన్ వెళ్తున్న సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు..



**వేములవాడ, జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని గురువారం భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ 53వ జన్మదినం పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ,అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తన పాదయాత్ర ద్వారా తెలంగాణ ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని, ప్రజాగొంతుకై నిలిచి తెలంగాణలో కమల దళానికి ఊపుతెచ్చారని,ప్రజా ఆశీర్వాదంతో రెండవ సారి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఘనవిజయం సాధించి. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దుర్శెట్టి రాజు, పత్తిపాక శ్రీనివాస్, లోకోజి సతీష్ ,జక్కని రాజేశం, హన్మయ్య చారి,మట్క%శీ% మల్లేశం,పాటి సుధాకర్,ముకేశ్,నగురం తిరుపతి,ఎన్నం శ్రీధర్, కోన రమేష్, తూమ్ గణేష్ ,లక్క అనిల్, పత్తిపాక కూడా మల్లయ్య, నేరెళ్ల నాగరాజు, దొంతుల అశోక్,గుర్రం నరేందర్,పొలాస సతీష్,పొంచెట్టి తిరుమల్ మరియు బండి సంజయ్ అభిమానులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో ప్రత్యేక పూజలు



**గజ్వేల్ జులై 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ నాయకుడు రవిచంద్రన్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, మరియు వాసవి వనిత క్లబ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో వాసవి మాత ఆలయంలో గోపూజ మరియు గోవు దాన మరియు రవిచంద్రన్ దంపతుల పేరు మీద పూజ అర్చన చేయించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,పులిహెూర పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు,వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి,అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్,ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్, వాసవి యూత్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్,కైలాస ప్రశాంత్ ,ఉమేష్,సంతోష్, సత్యనారాయణ, నితీష్,బుద్ధ శంకరయ్య,తెరాల రాజు,సిద్దేశ్వర రవి గంగ రమేష్,వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల అనిత, జనరల్ సెక్రెటరీ తేరాల పద్మ,కోశాధికారి మహంకాళి చంద్రకళ,పీ ఆర్ ఓ జగ్గయ్య లత, తదితరులు తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన..




**జమ్మికుంట, జూలై 11( మన వార్త ప్రతినిధి):** మాదకద్రవ్యాల వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని ఎక్సైజ్ ఎస్సై సౌమ్య అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనపై జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యయుడు ఆకుల సదానందం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై సౌమ్య తొమ్మిది,పదవ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగించడం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వాటి వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి లాంటి పదార్థాలను వినియోగించమని కోరినట్లయితే తిరస్కరించి, ఆ విషయాన్ని పోలీసులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడితోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**చందుర్తి జూలై 11 ( మన వార్త ప్రతినిధి )** చందుర్తి మండల కేంద్రంలో కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి తమ ప్రియతమా నాయకుడికి శుభాకాంక్షలుతెలిపారు.రానున్నకాలంలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రతీ కార్యకర్తకు కష్టంలో తోడుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్,మండల ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, మండల ఉపాధ్యక్షులు వంకాయల కార్తీక్, బందెల వెంకటేష్, కూతురు మహేందర్ రెడ్డి,ఉగిలే శ్రీనివాస్, నీరటి చంద్రశేఖర్, గడికొప్పుల జీవన్,మండల కార్యదర్శిలు పెరుక రంజిత్, నాయకులు పెరుక గంగరాజు, అంబాల శ్రీకాంత్,తిరుపతి నాయక్,మ్యాకల జలందర్,మెంగని శ్రీనివాస్,మెడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, పోవారి గణేష్, చిరుత రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాలను కాపాడుకుందాం



**-సామజిక సేవకులు వంకాయల కార్తీక్‌లివనపర్తి సతీష్**

**చందుర్తి జూలై 11 ( మన వార్త ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మరిగడ్డ గ్రామం లో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం జోగాపూర్ వెళ్లే మూల మలుపు వద్ద సంవత్సరం క్రితం అతి వేగంగా కారు ఢీ కోనగా ధ్వంసం అయిన నేతాజీ విగ్రహం అప్పటి స్థానిక ఎస్ ఐ సునీల్ మరియు చందుర్తి మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ తమ సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు, మరోసారి కూడ కారు ఢీ కోట్టగా విగ్రహాన్ని స్థానికులు పక్కనపెట్టారు దాదాపు ఎనిమిది నెలలు గడిచిన ఇప్పటివరకు ఆ విగ్రహం అలాగే ఉంది మరల విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని సామాజిక సేవకులు వంకాయల కార్తీక్,వనపర్తి సతీష్,నాయకులను పత్రిక ముఖంగా కోరుతున్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**వేములవాడ జూలై 11 (మన వార్తా ప్రతినిధి )** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తప్పకుండా అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి అయ్యో లాగా చూస్తా అని భరోసా ఇచ్చారు.

మన వార్త

శుక్రవారం 12 జులై 2024

MANA VAARTHA



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



–పరమేశ్వర్ రెడ్డి.

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 12, (మన వార్త)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిల్కానగర్ ప్రాంతానికి సంబంధించిన ఏ లలిత అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూపాయలు 2,50,000 మంజూరు చేయించి, ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి బాలరాజ్,ఆగం రెడ్డి, ప్రేమ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేడుకలు..



**జమ్మికుంట, జూలై 11( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు హుజూరాబాద్ లో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వుండాలని, మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు లంకదాసరి లావణ్య ,ఆలేటి సుశీల, ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొడం రజిత, పుష్పలత, పుల్ల రాధ, మల్లీశ్వరీ, రేణుకా, సొల్లు సునిత, స్వరూప, సునిత, కడారి తిరుమల, లక్ష్మీ, రిబ్కా ,ఖరీమా, మానస, సోల్లు హైమావతి, వీరితో పాటు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు,మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, బండారి సదానందం,ప్రవీణ్,రియాజ్, చాంద్ పాషా, ఇంద్రసేనారెడ్డి, ఐలయ్య, తిరుపతి, కిషోర్, కిరణ్ రెడ్డి, మధుకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట మండల కేంద్రంలో

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకల



**ఇల్లందకుంట ,జూలై 11 (మన వార్త ప్రతినిధి )** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఇళ్ళందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధుల చే కేక్ కట్ చేయించి పండ్లను ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పర రమేష్, అరెల్లి శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య, కంకణాల సురేందర్ రెడ్డి, అంతం ఎల్లారెడ్డి, మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, బండి రాజు, తిరుపతి, విశ్వేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం హుండీ లెక్కింపు



**గజ్వేల్ జులై 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో గురువారం హుండీ లెక్కించడం జరిగింది, 72 రోజుల హుండీ లెక్కింపు రూపాయలు 14,74,097/- రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాణాధికారి శ్రీమతి ఎస్. అన్నపూర్ణ తెలిపారు, ఈ హుండీ లెక్కింపునకు, కార్య నిర్వహణ అధికారి, రవి కుమార్,శ్రీ శరభేశ్వర ఆలయం, సిద్దిపేట, వారి పర్యవేక్షణలో జరిగింది. ఈ హుండీ లెక్కింపునకు సత్యసాయి సేవా సమితి గజ్వేల్, భ్రమరాంబిక సేవా సమితి హైదరాబాదు వారు పాల్గొన్నారు, హుండీ లెక్కింపులో సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

# పుట్టిన రోజు వేడుకలు



**గజ్వేల్ జులై 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మీడియా ముఖంగా మండల ముఖ్య నేతలు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నుంచి ఎదిగి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా మరియు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథిగా భాద్యతలు చేపట్టి తెలంగాణలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కొరకు కృషి చేసిన కాషాయ దళపతి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, ఎస్ సి మోర్చ జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, ఎస్ సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే శేకర్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం కృష్ణ, మండల బీజేపీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధరణ పొంది,ప్రజా పాలన చేస్తున్న ఏకైక వ్యక్తి కోసం బండి సంజయ్




– బీజేపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి

– కమలాపూర్ లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**కమలాపూర్,జులై 11( మన వార్త ప్రతినిధి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ లోక్ సభ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ 52 వ జన్మదినం సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి స్థానిక బస్టాండ్ కూడలి లో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయేంద్ర రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజా ఆదరణ చెందిన వ్యక్తి అని పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు దేశవ్యాప్తంగా ప్రజలు హర్షించారని అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఒక వ్యక్తి రక్తం దానం చేయడం వల్ల ఆ రక్తాన్ని ప్లాస్మా సీరం ద్వారా వివిధ పద్ధతిలో వేరు చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని ఆయన అన్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని స్వచ్ఛందంగా రక్తదానం చేసిన కార్యకర్తలకు అభిమానులకు మండల ప్రజలకు ప్రత్యేకంగా ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కనుకుంట్ల అరవింద్ కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి మాజీ ఎంపిటిసి జరిపోతుల రమేష్ మండల దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి రాజమహమ్మద్ మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పెండ్యాల తిరుపతిరెడ్డి మండల కార్యదర్శి తుమ్మ నరేష్ మాజీ సర్పంచ్ రత్నాకర్ సీనియర్ నాయకులు మేడిపల్లి రాజు కానుకుంట బ్రహ్మచారి రమేష్ ప్రశాంత్ రాజు ప్రవీణ్ ప్రశాంత్ కిన్నెర రమేష్ ఎగ్గోజి శ్రీనివాస్ సురేష్ పులి సాంబయ్య సంతోష్ బిక్షపతి రాజ్ కుమార్ మండ కుమార్ బోయిని సుభాష్ ఉల్లాల సంజయ్ నరిగే ఓదెలు బీజేవైఎం మండల అధ్యక్షులు పుస్కూరి రాంబాబు ప్రధాన కార్యదర్శులు బూర కుమార్ స్వామి వంశీకృష్ణ పసునూటి రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు





**వేములవాడ జూలై 11 ( మన వార్త ప్రతినిధి )**వేములవాడ సబ్ డివిజన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ. ఎస్. శేషాద్రిని రెడ్డి యువ ఫౌండేషన్ అభ్యర్థులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి, పోలీస్ మరియు ఆర్మీ అభ్యర్థుల కు ఇచ్చే ఉచిత ఫిజికల్ శిక్షణ గురించి అడిషల్ ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అభ్యర్థులు పలు సూచనలు ఇస్తూ ఉన్నత లక్ష్యం దిశగా వెళ్ళుటకు అనుకున్న లక్ష్యం చేరుటకు కష్టపడాలి అని, కష్ట పడితే విజయం కచ్చితంగా దక్కుతుంది అని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమలకు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అభ్యర్థులు పద్మ, స్వాతి, లావణ్య, వినయ్, సాయి కృష్ణ, రామ్ కుమార్, మహేష్,సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ జర్నలిస్ట్ పై దాడికి నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన



**వేములవాడ జూలై 11 ( మన వార్తా ప్రతినిధి )**ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి కవరేజ్ కి వెళ్ళిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై పోలీస్ అధికారి సీఐ రాజేందర్ దాడికి నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ చౌక్ లో అఖిలపక్షం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ చౌక్ నుంచి, తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తరలివెళ్లి, తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టులపై, పోలీసులు దాడి చేయడం అమానుషమని, నిరుద్యోగులు, విద్యార్థులు సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మీడియాపై, మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడులు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. జర్నలిస్టు శ్రీ చరణ్ పై దాడి చేసిన సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్రగోల వెంకటేశం, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, విద్యార్థి సంఘం నాయకులు,జర్నలిస్టులు, తదితరులు ఉన్నారు.

## రామకృష్ణాపూర్ పరిధిలోనీ బ్యాంకుల వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**మంచిర్యాల్ జూలై 11 (మన వార్త ప్రతినిధి)** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనియన్ బ్యాంక్, దక్కన్ గ్రామీణ బ్యాంక్ మరియు బ్యాంకుల వద్ద అమాయక బాధితుల నుండి డబ్బు దొంగతనాలు,ATMల వద్ద మోసం చేసి డబ్బులు దొంగతనాలకు పాల్పడకుండా, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను తనిఖీ చేయడం జరిగింది. బ్యాంక్ ల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు మరియు అత్యవసర పరిస్థితుల్లో పనిచేసే అలారం సిస్టం పనితీరు ను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా బ్యాంకు సంబంధించిన సిబ్బందితో బ్యాంకులలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే డయాల్ 100 కాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలపడం జరిగింది. ఈ తనిఖీల్లో రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ నీళ్ల జూలూరుపాడు మండలానికి అందించాలి



**భద్రాద్రి కొత్తగూడెం,జూలై 11 (మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు)**సీతారామ ప్రాజెక్టు నీళ్ళు జూలూరుపాడు మండలానికి అందించాలని అకిలలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి భానో ధర్మ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు అరం రామయ్య, సహకార సంఘం చైర్మన్ చీమలపాటి భిక్షం, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు , సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,బిఆర్ఎస్ నాయకులు ఎక్స్ ఎంపీపీ మూడు చిట్టిబాబు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసరావు లు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగునీరు అందించేందుకు సుమారు 8 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టును నిర్మించారని100 కోట్లతో సాగర్ కెనాల్కు వైరా చెరువుని నింపేందుకు చేస్తున్న ప్రాజెక్టు పనులను తక్షణమే నిలుపుదల చేసి, ఆ నిధులను జూలూరుపాడు మండలానికి మళ్లించి డిస్ట్రిబ్యూషన్ పిల్ల కాలువ ద్వారా నిరందిస్తే జూలూరుపాడు సుజాతనగర్ చంద్రుగొండ మండలాల్లో రైతాంగానికి పంట పండించుకునేందుకు అనువుగా ఉంటుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ పెద్దలు ఆలోచించి జూలూరుపాడు మండలానికి నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సాగునీరును జూలూరుపాడు మండలానికి అందించేందుకు వివిధ రూపాల్లో ఆందోళన చేయనట్టు వారు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ తిరువెంగళరాజు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు లకావత్ శ్రీనివాస్, ఏఐపీకేఎంఎస్ డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ,ఏఐపీకేఎస్ మండల్ నాయకులు తోటకూరి నరేష్, రైతులు ముల్లపాటి సత్యనారాయణ రాజు వెంకటేశ్వర్లు, శీను, వీరభద్రం, జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# కంగువ కూడా రెండు భాగాలేనా..?



సూర్య హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ శివ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కంగువ. ఈ సినిమా ను యువి క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి.సినిమాను దాదాపు 200 కోట్ల పైన బడ్జెట్ తో తెరకెక్కించారని తెలుస్తుంది. ఈ ఇయర్ దీపావళి సందర్భంగా రిలీజ్ కాబోతున్న ఈ సినిమా లో సూర్య డిఫరెంట్ గెటప్స్ లో కనిపించనున్నారు. సూర్య కంగువ పీరియాడికల్ కథ తో వస్తుంది. సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా కంగువ తప్పకుండా ఆ అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని అంటున్నారు.ఐతే ప్రస్తుతం కొద్దిగా బడ్జెట్ ఎక్కువ అయిన ప్రతి సినిమాను రెండు భాగాలుగా రిలీజ్ చేయడం కామన్ గా మారింది. అందులో భాగంగానే కంగువ సినిమా ను కూడా రెండు భాగాలుగా రిలీజ్ చేస్తారని అంటున్నారు. దాదాపు కంగువ కూడా రెండు పార్టులుగా రిలీజ్ పక్కా అని తెలుస్తుంది. ఐతే ఈ విషయాన్ని చిత్ర యూనిట్ బయటకు చెప్పట్లేదు. సూర్య కంగువ పార్ట్ 1 క్లైమాక్స్ లో పార్ట్ 2 ఉంటుందని క్లూ ఇస్తారట. కచ్చితంగా సూర్య అన్ని సినిమాలు ఒక లెక్క ఈ సినిమా మరో లెక్క అనిపించేలా చేస్తుందని అంటున్నారు. సూర్య మార్క్ మూవీగా కంగువ నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెచ్చుకుంటుందని తెలుస్తుంది. మరి సూర్య కంగువ అంచనాలకు తగినట్టు గానే ఉంటుందా లేదా అన్నది చూడాలి. సూర్య కంగువ సినిమా లో దిశా పటాని హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీగా రిలీజ్ ప్లాన్ చేశారు. సూర్య సినిమాను తెలుగులో కూడా భారీ రేంజ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. తెలుగు లో సూర్యకు క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారని తెలిసిందే. అందుకే సూర్య కంగువకు ఇక్కడ కూడా సూపర్ హైప్ వచ్చింది.

## ఘనంగా బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**శంకరపట్నం,జూలై 11(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శంకరపట్నం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త నుండి కార్పోరేటర్ గా,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా,కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా, మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగిన నాయకుడు బండి సంజయ్ కుమార్ అని కొనియాడారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ధాసారపు నరేందర్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజా బాషా,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, శక్తి కేంద్ర ఇన్చార్జులు రసమల్ల శ్రీనివాస్, ప్రశాంత్,బిజిలి సారయ్య, కనకం సాగర్,గూళ్ల రాజు, రాజేందర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావు ను కలిసిన ఎన్ సీ. సంతోష్ గుప్తా



**గజ్వేల్ జులై 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ యువ నాయకులు, సిద్దిపేట కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షులు ఎన్ సీ. సంతోష్ జన్మదినం సందర్భంగా గురువారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు ఎన్ సీ సంతోష్ కు శాలువాతో సన్మానించి, మితాయి తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భాస్కర్, దాసు, ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణు, ఆరిఫ్, ప్రవీణ్, సంతోష్, వెంకటేష్, సతీష్, బిక్షపతి, సంపత్, బాలేష్, సాయి, నరేందర్, దయానంద్, వినయ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్ భద్రత ,ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి..



**-నిర్లక్ష్యంగా వాహనాలు నడుపవద్దు..**

**వేములవాడ, జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్.వేములవాడ రూరల్ పరిధిలోని వట్టెముల గ్రామంలో ప్రజలకు మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్దల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.ప్రజలు రోడ్ భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సిట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, ప్రాణం ఎంతో విలువైనది అని మన మీద మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని మద్యం సేవించి, నిర్లక్ష్యంగా ,ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ లో ,అవగాహన రహిత్యంలో వాహనాలు నడుపుతు ప్రాణాల మీద తెచుకోవద్దని అన్నారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,మైనర్ డ్రైవింగ్ చేయడం నేరం అని మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదు అని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.ఏఎస్పీ వెంట రూరల్ ఎస్.ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

# అంతర్జాతీయ టీ20ల్లో

## చరిత్ర సృష్టించిన భారత్!




భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక విజయాలు నమోదు చేసిన జట్టుగా నిలిచింది.ఐదు టీ20 సిరీస్‌లో భాగంగా బుధవారం జింబాబ్వేతో జరిగిన మూడో టీ20లో విజయానంతరం ఈ రికార్డు నెలకొల్పింది. ఈ విజయంతో టీ20 ఫార్మాట్‌లో 150 విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా భారత్ చరిత్రకెక్కింది. టీ20 ఫార్మాట్‌లో ఇప్పటివరకు 230 మ్యాచ్‌లు ఆడిన భారత్.. 150 మ్యాచ్‌ల్లో గెలుపొంది అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక విజయాలు నమోదు చేసిన రెండో జట్టుగా పాకిస్థాన్ ఉంది. పాక్ 245 మ్యాచ్‌ల్లో 142 విజయాలు అందుకుంది. ఈ జాబితాలో న్యూజిలాండ్ 220 మ్యాచ్‌ల్లో 111 విజయాలు, ఆస్ట్రేలియా 195 మ్యాచ్‌ల్లో 105 విజయాలు, దక్షిణాఫ్రికా 185 మ్యాచ్‌లో 104 విజయాలు సాదించి తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మూడో టీ20లో భారత్ 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్ (66బీ 49 బంతుల్లో 7ఐ4, 3ఐ6), రుతురాజ్ గైక్వాడ్ (49బీ 28 బంతుల్లో 4ఐ4, 3ఐ6), యశస్వి జైస్వాల్ (36బీ 27 బంతుల్లో 4ఐ4, 2ఐ6) రాణించడంతో ముందుగా భారత్ 4 వికెట్లకు 182 పరుగులు సాధించింది. ఛేదనలో జింబాబ్వే 6 వికెట్లకు 159 పరుగులే ఓడింది. మైయర్స్ (65 నాటౌట్, 49 బంతుల్లో 7ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్. వాషింగ్టన్ సుందర్ (3/15), అవేష్ ఖాన్ (2/39) జింబాబ్వేను కట్టడి చేశారు.

## బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



**గంభీరావుపేట,జూలై 11 (మన వార్త ప్రతినిధి )** గంభీరావుపేట కేంద్రంలో మంగళవారం రోజున బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సీతారామ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బండి సంజయ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతోని ఉండాలని పూజలు చేశారు అనంతరం తెలంగాణ స్థూపం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీద ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ పత్తి స్వామి రాజ్ బిజెపి రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్ లక్ష్మి పురం రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ కోటయ్య రాజేందర్ రెడ్డి, లక్కిరెడ్డి రాజిరెడ్డి, కాట నరేష్ సర్వతం నర్సింలు తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## వికలాంగుడు ఓదెల నరేష్ సేవా కార్యక్రమాలను గుర్తించి అభినందించిన రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి



**వేములవాడ, జూలై 11 ( మన వార్త ప్రతినిధి)**వేములవాడ వికలాంగుడు ఓదెల నరేష్ చేసినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించిన వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి అభినందించారు .మాది చాలా నిరుపేద కుటుంబం మాకు ఇల్లులేదు గత 10సంవత్సరాలనుండి వేములవాడ పట్టణంలో ఒక అద్దె ఇంట్లో నివాసిస్తున్నడు.ఓదెల నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు 2016 నుండి అనేక రాకల సేవ కార్యక్రమలు చేస్తున్న అని ఈఓ కి వెల్లడించారు కరోనా టైం లో మాస్కులు, చలికాలంలో దుపట్టు, ఎండాకాలంలో వాటర్ బాటిల్ లు అన్నదాన కార్యక్రమంలు చేస్తున్నాడు .ఏ వికలాంగుడు చేయని కార్యక్రమలు వికలాంగుడు ఓదెల నరేష్ చేస్తున్నాడు అని ఈవో కి వెల్లడించారు.రూపాయి సంపాదిస్తే సగభాగం సేవ కార్యక్రమకు ఖర్చు పెడతానని ఆలయ ఈవోకి వెల్లడించారు. 2011 నుండి అనేక పోటీ పరీక్షలు రాసిన ఏనాడు కూడా విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు వికలాంగుల ఓదెల నరేష్ చేసినటువంటి సేవా కార్యక్రమాలను వేములవాడ రాజన్న దేవస్థానం ఈవో అభినందించారు.వారి వెంట ఆలయ అధికారులు వికలాంగుడిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమం సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఓదెల నరేష్ ను ప్రభుత్వం గుర్తించాలని వేడుకుంటున్నాడు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గా శ్రీధర్ బాబు



**ఇల్లందకుంట, జూలై 11( మన వార్త ప్రతినిధి )** ఇల్లందకుంట మండల పరిధిలోగల టేకుర్తి ఆదర్శ పాఠశాలకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రిన్సిపల్ గా పని చేసిన ఎం సత్యనారాయణ చారి వ్యక్తిగత కారణాలవల్ల ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించలేనని ఉన్నతాధికారులకు నివేదించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీనియర్ ఉపాధ్యాయులైన శ్రీ కండెం శ్రీధర్ బాబు ని ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ కండెం శ్రీధర్ బాబు నీ గురువారం రోజున ఉదయం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది . అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మమత తో పాటు ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ చారి. తిరుపతిరెడ్డి శంషాద్దీన్. రవి. సంధ్యారాణి.భాగ్యలక్ష్మి. అన్వర్ పాషా సూర్య.తిరుపతి. భవానీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రవిడ్‌కి స్పెషల్ థాంక్స్ చెప్పిన రోహిత్..



తాజాగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారత ప్రపంచ కప్ గెలుపులో అత్యంత ముఖ్యపాత్ర పోషించిన రాహుల్ ద్రవిడ్‌కు ఒక స్పెషల్ థాంక్స్ చెప్పుకున్నారు.2021 నవంబర్‌లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన ద్రవిడ్ 2024, జూన్ 29న దిగిపోయారు. ఆ రోజు భారత్ జట్టు దక్షిణాఫ్రికాను ఓడించి 11 సంవత్సరాల తర్వాత ఐసీసీ టీ20 ట్రోఫీని గెలుచుకుంది. అలా ధోని–గ్యారీ కిర్‌స్టన్, ధోని–లక్ష్మీపతి రాజు జంటల తరహాలోనే రోహిత్–ద్రవిడ్ జంట కూడా భారతదేశానికి వరల్డ్ కప్‌ను అందించారు. ఇకపై రోహిత్ వన్డేలు, టెస్ట్‌లలో కెప్టెన్‌గా కొనసాగుతారు కానీ, ద్రవిడ్ స్థానంలో కొత్త కోచ్ వచ్చారు. రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్ కలిసి భారత క్రికెట్ టీమ్ కు అద్భుతమైన విజయాలు అందించారు. ఆసియా కప్ గెలవడం, 2023 వన్డే వరల్డ్ కప్, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవడం, భారత్‌ను నంబర్ 1 వన్డే, టెస్ట్ జట్టుగా చేయడం వంటి ఘనతలు సాధించారు. అందుకే, దాదాపు మూడు సంవత్సరాల పాటు కోచ్‌గా ఉన్న ద్రవిడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ రోహిత్ శర్మ తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. “ప్రియమైన రాహుల్ భాయ్, నా భావాలను సరిగ్గా వ్యక్తీకరించడానికి నేను సరైన పదాల కోసం వెతుక్కుంటున్నా, నా మనసులోని భావాలను కరెక్ట్ గా ఎక్స్‌ప్రెస్ చేస్తారని అనుకోవడం లేదు. ఇదిగో నా ప్రయత్నం,” అని 2007లో ద్రావిడ్ నేతృత్వంలో భారత్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఒక ఇన్‌స్టా పోస్ట్ స్టార్ట్ చేశాడు.“నా చిన్నతనం నుంచి నేను మిమ్మల్ని కోట్లాది మంది ఫాలోవర్ల లాగానే చూస్తూ వచ్చాను. కానీ మీతో టీమిండియా విజయాల కోసం పని చేసే అదృష్టం నాకు కలిగింది. ఈ ఆటలో మీరు ఒక లెజెండ్, కానీ మీరు మీ ప్రశంసలు, విజయాలన్నింటినీ వదిలిపెట్టి, మాలాగా నడిచారు. కోచ్ అయినా మీతో ఏదైనా చెప్పగలిగేంత స్వేచ్ఛ మాకు ఇచ్చారు. “మీ వినమ్రత, ఈ ఆట పట్ల మీకున్న అంతులేని ప్రేమే మీ వరం. మిమ్మల్ని చూసి నేను చాలా నేర్చుకున్నా. మణం కలిసి పనిచేసిన ప్రతి క్షణాన్ని నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటా. నా భార్య మిమ్మల్ని నా “వర్క్ వైఫ్” అని పిలుస్తుంది. మిమ్మల్ని నా స్నేహితుడిగా పిలవడం నా అదృష్టం.” అని రోహిత్ ఒక ఎమోషన్ పోస్టు షేర్ చేశారు.